# మహారథోత్సవంలో తెదేపా మాజీ జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి



( నేటి దర్శిని మంత్రాలయం :
రాఘవేంద్ర స్వామి 355వ మహారతోత్సవంలో తెదేపా కర్నూలు జిల్లా పార్లమెంటు మాజీ జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి పాల్గొన్నారు. ఈయనతో పాటు తెలంగాణ రాష్ట్ర వాల్మీకి రాష్ట్ర అధ్యక్షులు తిమ్మప్పతో కలసి సోమవారం రోజు మంత్రాలయం చేరుకున్న తిక్కారెడ్డికి తెదేపా నాయకులు పన్నగ వెంకటేశప్ప స్వామి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి, జిల్లా తెదేపా నాయకులు ఎల్లారెడ్డి, సుంకప్ప గారి నరసింహ హండే హనుమంతు, కోసిగి తెదేపా నాయకులు భరద్వాజ్ శెట్టి, సున్నం రామకృష్ణ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం చేరుకున్న వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీఠాధిపతి తో కలిసి రాఘవేంద్ర స్వామి మూల బృందావనం దర్శించుకున్నారు. ఉత్సవమూర్తి ప్రహ్లద రాయల వసంతోత్సవ కార్యక్రమంలో పీఠాధిపతితో కలిసి పాల్గొన్నారు. మహారథోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి తిక్కా రెడ్డి పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై ముమ్మరంగా వాహన తనిఖీలు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: ఎస్సై వినోద్ కుమార్**



**చిట్వేలు(( నేటి దర్శిని )**
చిట్వేలు పట్టణంలోని ప్రధాన రహదారిపై ఆదివారం పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్ఐ వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువపత్రాలు, హెల్మెట్ తదితర అంశాలను పరిశీలించారు. నిబంధనలు పాటించని వాహనదారులకు తగిన సూచనలు చేశారు. రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తుల్జాపూర్ స్వప్న



**అనంతపురం (గుంతకల్లు), ఆగస్టు 31 ( నేటి దర్శిని )**
అనంతపురం నగరంలోని ఎం వై ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన అనంతరం జిల్లా టిడిపి అధ్యక్షుడు, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కొడుకు, కుమార్తెల వివాహానికి ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్ పర్సన్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆమె వధూవరులను మనసారా ఆశీర్వదించారు.

# రేణిగుంట సబ్ డివిజన్‌లో సెక్షన్ 30 అమలు

**చిట్వేలు, ( నేటి దర్శిని )ఆగస్టు 31**
రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 30వ తేదీ వరకు సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు తెలిపారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. పోలీసుల అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు, రాస్తారోకోలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించరాదని సూచించారు. రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని రేణిగుంట, గాజులమండ్యం, ఏర్పేడు, రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలు, పుల్లంపేట, పెనగలూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో సెక్షన్ 30 అమలులో ఉంటుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించి కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

# వైభవంగా ప్రహ్లాద రాయల మహా రథోత్సవం











**-నమో:రాఘవేంద్ర నామస్మరణతో పులకించిన తుంగాతీరం**

**-శ్రీమఠంలో విశేష పూజలు**

**( నేటి దర్శిని )న్యూస్ మంత్రాలయం:**
అశేష భక్త జన వాహిని మధ్య పవిత్ర తుంగభద్ర నది తీరాన ప్రహ్లద రాయల మహా రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 355వ. సప్తరాత్రోత్సవాలలో భాగంగా సోమవారం ఉత్తరారాధనలో భాగంగా స్వామి మూల బృందావనానికి విశేష క్షీరాభిషేకం మహా పంచామృత అభిషేకం నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. నవరత్న కవచాలు మణులు మాణిక్యాలతో బృందావనాన్ని అలంకరించారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి హారతి ఇచ్చారు. ఉత్సవ మూర్తి ప్రహ్లద రాయలను శ్రీ మఠం నుంచి మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో వెళ్లి వేద పాఠశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీమఠానికి చేరుకుని బృందావనం చెంతన పీఠాధిపతులు మంగళహారతులు ఇచ్చారు. వసంతోత్సవంలో భాగంగా అర్చకులు వేద పండితులు మఠం అధికారులపై రంగులు చల్లి ఆశీర్వదించారు. మఠం నుంచి ఊరేగింపుగా తీసుకు వచ్చి అందంగా అలంకరించిన రథంపై ఉంచారు. పీఠాధిపతి భక్తులకు అనుగ్రహ సందేశం ఇచ్చారు. అనంతరం శ్రీమఠం మద్వకారిడార్ లో అశేష భక్త జన వాహిని మధ్య, నమో రాఘవేంద్ర నామస్మరణతో, మంగళ వాయిద్యాల, మేళ తాళాలు యువతీ యువకులు నృత్యాలు కోళాటల మధ్య పుర వీధులలో మహా రథోత్సవం వైభవంగా నిర్వహించారు.

**నేపాల్ దేశానికి ఆర్థిక సహాయం**
అకాల వరదలతో అతలాకుతలం అయిన నేపాల్ దేశానికి శ్రీ మఠం తరుపున ఆర్థిక సహాయంతో పాటు ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తామని పీఠాధిపతి తెలిపారు.

**ఉద్యోగస్తులకు తీపి కబురు**
ఒప్పంద ఉద్యోగులకు సెప్టెంబర్ 1 నుంచి 2500 పెంచడమే కాకుండా శాశ్వత ఉద్యోగస్తులకు 10.92 శాతం వేతనం పెంచుతున్నట్లు పీఠాధిపతులు శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ఉద్యోగస్తులకు తీపి కబురు చెప్పారు.

**వంద ఎకరాల్లో తాగునీటి వ్యవస్థ**
కోట్లాది రూపాయల వ్యయంతో శుద్ధి నీరు సరఫరాతో మంత్రాలయం ప్రజలకు తాగు నీటి కష్టాలు తీరుస్తామన్నారు. భక్తుల వసతి

**సౌకర్యార్థం బహుళ అంతస్తుల భవనం**
మఠం నిధులతో రాఘవేంద్ర కూడలిలో 12 అంతస్తుల భవనాని అన్నీ సౌకర్యాలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ మఠం భక్తజనసంద్రం సప్తరాత్రోత్సవాలలో భాగంగా మహా రథోత్సవానికి దేశం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మంత్రాలయానికి తరలి వచ్చారు. దీంతో మంత్రాలయం పరిసర ప్రాంతాలు శ్రీ మఠం భక్త జనసంద్రంగా మారింది. మఠం ప్రాకారం మద్వకారిడార్ , ప్రధాన రహదారులు, తుంగభద్ర నదీతీరంలో భక్తులతో కిటికీలాడాయి. భక్తులు క్యూలైన్ ల ద్వారా రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. సీఐ దస్తగిరి, సిఐ రామానుజులు, ఎస్సై మల్లికార్జున, ఎస్సై విజయ్ కుమార్, ఎస్సై శివాంజల్ లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. అధిక సంఖ్యలో వాహనాలు రావడంతో ట్రాఫిక్ ను నియంత్రించడంలో పోలీసులు వాహనాలను మళ్ళించారు.

# నేటి అర్ధరాత్రి నుంచి నిరవధిక సమ్మె: సీఐటీయూ

**అనంతపురం గుంతకల్లు): ఆగస్టు 31( నేటి దర్శిని )**
ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ శ్రీ సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.వి. నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ, వైద్యం, డ్యూటీలకు వెళ్లేందుకు అయ్యే ఖర్చులు



కూడా భరించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వేతన బకాయిలు చెల్లించాలని కోరుతూ ఈ నెల 10వ తేదీన కలెక్టర్‌కు సమ్మె నోటీసు అందజేసినా, ఇప్పటివరకు కలెక్టర్ కార్యాలయం, వాటర్ సప్లై బోర్డు నుంచి ఎటువంటి స్పందన రాలేదని తెలిపారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో నేటి అర్ధరాత్రి నుంచి శ్రీ సత్యసాయి వాటర్ సప్లై కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. ప్రజలకు నిరంతరం తాగునీరు అందిస్తున్న కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకుండా పని చేయించడం అన్యాయమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఐదు నెలల బకాయి వేతనాలను చెల్లించి సమ్మెను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి వాటర్ సప్లై యూనియన్ కార్యదర్శి వన్నూరప్ప, కోశాధికారి శ్రీనివాసులు, లక్ష్మిరెడ్డి, ఇమాములు, రామకృష్ణ, నడిపి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# శిరీషకు న్యాయం చేయాలి

**-నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ం**



**హైదరాబాద్, ( నేటి దర్శిని )**
నర్సింగ్ ఆఫీసర్ శిరీషకు జరిగిన ఘటనపై నిష్పక్షపాతంగా, వేగంగా దర్యాప్తు పూర్తి చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శిరీషకు న్యాయం చేయాలంటూ 'వీ వాంట్ జస్టిస్ ఫర్ శిరీష' నినాదంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు నోముల సూర్యనారాయణ తెలిపారు. నర్సింగ్ ఆఫీసర్లు, ముఖ్యంగా మహిళా నర్సింగ్ ఆఫీసర్లు విధులు నిర్వహించే ఆసుపత్రులు, నర్సింగ్ హాస్టళ్లలో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని ఆయన కోరారు. ఆసుపత్రులు, హాస్టళ్లలో సీసీటీవీ కెమెరాలు, తగినంత భద్రతా సిబ్బంది, అత్యవసర రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేసి సురక్షితమైన పని వాతావరణం కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్య న్యాయ సలహాదారు భారతి మాట్లాడుతూ శిరీష ఘటన తీవ్రంగా బాధాకరమని, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. నర్సింగ్ ఆఫీసర్ల హక్కులు, భద్రత కోసం అసోసియేషన్‌తో కలిసి పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# నంచర్ల లో తాగునీటి బోరు ఏర్పాటు

**చిప్పగిరి, ఆగస్టు 31 ( నేటి దర్శిని )**
ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి వైకుంఠం జ్యోతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకు చిప్పగిరి మండలం,నంచర్ల గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం



కొత్త బోరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నంచర్ల టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు వంచేటి శివలింగప్ప, పత్తికొండ సంజీవరాయుడు, నంచర్ల టిడిపి నాయకులు విరూపాక్షి రెడ్డి,హేమంత రెడ్డి,ఉసిని వెంకటేశులు, ఉసిని రామాంజనేయులు, రవితేజ, తిమ్మప్ప, దేవేంద్ర, మస్తాన్, జనసేన నాయకులు శివ, షేక్షా వలి,పంచాయతీ సెక్రటరీ సురేంద్రనాథ్ , స్పెషల్ ఆఫీసర్ ఫరూక్, వాటర్ మెన్ హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

